# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 178 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 17 ఆగస్టు 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 178 17-08-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## రజనీకాంత్‌కు అభినందనలు

### సీఎం చంద్రబాబు

అమరావతి ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



సూపర్ స్టార్ రజనీకాంత్ కు అభినందనలు చెబుతూ ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. '50 ఏళ్ల అద్భుత సినీ కెరీర్ పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు. తన ఐకానిక్ నటనతో రజనీకాంత్ లక్షలాది మందిని అలరించారు. సామాజిక అవగాహన పెంచేలా చిత్రాలను తీశారు. రజనీకాంత్ రచనలు సామాజిక సమస్యలను ప్రతిబింబించాయి.' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.



## గౌతు లచ్చన్నకు చంద్రబాబు నివాళులు

స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.



### బడుగుల ఆశాజ్యోతి

## గౌతు లచ్చన్న

స్వాతంత్ర్య సమరయోధులు, బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్.

# అమెరికాతో వాణిజ్యం...

## రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు

- ట్రంప్ హయాంలో రష్యాతో వాణిజ్యం 20 శాతం పెరిగిందన్న పుతిన్
- రష్యా చమురు కొనుగోలుపై భారత్‌కు ట్రంప్ ఊరట
- సుంకాల విధింపుపై వెనక్కి తగ్గే అవకాశం ఉందని సూచన



అమెరికా, రష్యా సంబంధాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. అలస్కాలో జరిగిన శిఖరాగ్ర సమావేశం సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, ట్రంప్ పరిపాలనలో అమెరికా, రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 20 శాతం పెరిగిందని ఆయన తెలిపారు. "ఇది కేవలం సాంకేతికపరమైన సంఖ్యే అయినప్పటికీ, వాస్తవానికి వాణిజ్యం వృద్ధి చెందింది. సహకారానికి మాకు చాలా ఆసక్తికరమైన రంగాలు ఉన్నాయి" అని పుతిన్ అన్నారు. ఇంధనం, డిజిటల్ టెక్నాలజీ, అంతరిక్షం వంటి రంగాల్లో కలిసి పనిచేసేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు.

**ట్రంప్ వైఖరిలో మార్పు**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై కఠినమైన సుంకాలు విధిస్తామని హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆ తర్వాత తన వైఖరిలో మార్పు వచ్చినట్లు సంకేతాలిచ్చారు. భారత్‌పై 'సెకండరీ టారిఫ్'లు విధించాల్సిన అవసరం బహుశా రాకపోవచ్చని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. "భారత్ వంటి ఒక పెద్ద ఆయిల్ క్లయింట్‌ను రష్యా కోల్పోయింది. నేను సెకండరీ టారిఫ్ విధిస్తే, అది వారికి చాలా నష్టాన్ని కలిగిస్తుంది. అవసరమైతేనే ఆ పని చేస్తాను. బహుశా చేయాల్సిన అవసరం రాకపోవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ముందుగా ప్రకటించిన ప్రకారం, రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. పుతిన్ తో ట్రంప్ సమావేశం విజయవంతం కాకపోతే భారత్‌పై సుంకాలు మరింత పెరిగే అవకాశం ఉందని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కొద్ది రోజుల క్రితం హెచ్చరించారు. అయితే, రష్యాతో ఆర్థిక సహకారం వల్ల తమకే ప్రయోజనం ఉంటుందని అమెరికా భావిస్తున్నట్లు రష్యా వార్తా సంస్థ 'టాస్' పేర్కొంది.



### భద్రాచలం వద్ద పెరుగుతున్న

# నీటి ఉద్ధృతి..

**సాయంత్రానికి 29.6 అడుగులకు చేరిన నీటిమట్టం**

**రెండు రోజుల క్రితం 16 అడుగుల వద్ద నీటిమట్టం**

**నేటి సాయంత్రానికి 29 అడుగులకు చేరిన నీటిమట్టం**

**స్నానమాచరించే భక్తులు లోపలకు వెళ్లవద్దని హెచ్చరిక**

అమరావతి ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమంగా

- తరువాయి 2లో..

# ఏపీలో మరో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే....

## 12 చోట్ల అండర్‌పాస్‌లు

అమరావతి ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతులకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఈ క్రమంలోనే.. చెన్నై బెంగళూరు ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. రూ.17,930 కోట్ల వ్యయంతో చెన్నై – బెంగళూరు ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి

- తరువాయి 2లో..



## స్త్రీ శక్తి పథకం మహిళల గౌరవాన్ని పెంచుతుందన్న నారా లోకేష్

### స్త్రీ శక్తి పథకం మహిళల గౌరవాన్ని పెంచుతుందన్న నారా లోకేష్

అమరావతి ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలోని మహిళలకు ప్రత్యేక కానుకగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించడం జరిగింది. మహిళల దైనందిన జీవనంలో ఇది ఒక పెద్ద ఉపశమనంగా, స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశంగా నిలిచింది.



**నారా లోకేశ్ స్పందన**

ఈ పథకంపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఈ పథకాన్ని ప్రారంభించడం తమ ప్రభుత్వానికి గర్వకారణమని

- తరువాయి 2లో..

## ఏపీలో కొత్త క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్

అమరావతి ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలోనూ స్టేడియం నిర్మించాలని ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే కర్నూలు జిల్లాలో కొత్తగా క్రికెట్ స్టేడియం నిర్మించనున్నారు. దీనికి సంబంధించి మంత్రి టీజీ భరత్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. పంద్రాగస్టు సందర్భంగా కర్నూలులో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీజీ భరత్.. కర్నూలు క్రికెట్ స్టేడియం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. కర్నూలు

- తరువాయి 2లో..



# మరో కొత్త అల్పపీడనం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ కీలక వర్ష సూచన

అమరావతి ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ కీలక వర్ష సూచన జారీ చేసింది. వాయవ్య బంగాళాఖాతంలో ఆగస్టు 18, సోమవారం నాటికి మరో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇప్పటికే ఉన్న అల్పపీడనానికి ఇది తోడవడంతో, రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈ అల్పపీడనాల ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. అదే సమయంలో రాయలసీమ ప్రాంతంలో తేలికపాటి

- తరువాయి 2లో..




## ఓటర్ల జాబితా వివాదం..

### విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధం

న్యూఢిల్లీ ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ పట్ల ప్రజల నమ్మకాన్ని పెంపొందించాల్సిన తరుణంలో, ఓటర్ల జాబితాలో అవకతవకలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కర్ణాటక, బిహార్ రాష్ట్రాలతో పాటు పలు ప్రాంతాల్లో అనేక మంది ఓటర్లు తమ పేర్లు జాబితాల్లో లేవని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు అనేక విపక్ష నేతలు ఈ అంశంపై ఎన్నికల సంఘాన్ని గట్టిగా టార్గెట్ చేస్తున్నారు. ఈ ఆరోపణలకు సమాధానం ఇవ్వడానికి భారత ఎన్నికల సంఘం (ఈసీ) సిద్ధమవుతోంది. ఓట్ల చోరీ ఆరోపణల నేపథ్యంలో ఈ నెల 17న మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు

- తరువాయి 2లో..

### అధర్మం ఎంత బలంగా ఉన్నా

# అది తాత్కాలికమే: జగన్

**ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన జగన్**

**ధర్మం నెమ్మదిగా ముందుకెళ్లినా అది శాశ్వతమని వ్యాఖ్య**

**శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనమని ట్వీట్**



అమరావతి ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర ట్వీట్ చేశారు. అధర్మం ఎంత బలంగా ఉన్నా అది తాత్కాలికమని ఆయన పేర్కొన్నారు. ధర్మం ఎంత నెమ్మదిగా ముందుకెళ్లినా అది శాశ్వతం అని చెప్పారు.

- తరువాయి 2లో..

## వరద పోటుకు మళ్లీ దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్ట్ ఎగువ కాఫర్ డ్యాం

- గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు
- పోలవరం ప్రాజెక్టుకు పోటెత్తిన గోదావరి వరద
- వరద తాకిడికి దెబ్బతిన్న ఎగువ కాఫర్ డ్యాం

అమరావతి ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును వరదలు మరోసారి దెబ్బతీశాయి. గత పది రోజులుగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద నీరు పోటెత్తడంతో ప్రాజెక్టులోని ఎగువ కాఫర్ డ్యాం పాక్షికంగా దెబ్బతిన్నట్టు తెలుస్తోంది. వరద ఉద్ధృతికి కాఫర్ డ్యాంలో కొంత భాగం కోతకు గురైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి నదికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఈ తీవ్రమైన ప్రవాహం కారణంగా ఎగువ కాఫర్ డ్యాంకు సుమారు 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతులో

- తరువాయి 2లో..



# అటల్ బిహారీ వాజ్ పేయి అజాత శత్రువు

## - సంపన్నమైన భారతదేశాన్ని నిర్మించాలన్నదే వాజ్ పేయి సంకల్పం .. బీజేపీ పట్టణ అధ్యక్షులు ప్రసాద్ రావు, శివ- భీమవరం పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి 7వ వర్ధంతి

భీమవరం ఆగస్టు 16,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బలమైన సంపన్నమైన భారతదేశాన్ని నిర్మించాలనే సంకల్పంతో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జీవితాంతం పని చేశారని బిజెపి పట్టణ తూర్పు విభాగం అడబాల శివ, పడమర అధ్యక్షులు వబిలిశెట్టి ప్రసాదరావు అన్నారు. మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి 7వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం భీమవరం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ సెంటర్ లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశం ఎల్లప్పుడూ ఆయన చేసిన అద్భుతమైన సహకారాన్ని గుర్తుంచుకుంటుందని అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి అజాత శత్రువని, నైతిక విలువలకు కట్టుబడి ప్రధాని పదవిని కూడా వదులుకున్న గొప్ప నేత అని, ఆయన జీవితం భావితరాలకు డిక్షనరీ అని అన్నారు. ముందుగా వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గాదంశెట్టి వెంకటేశ్వర్లు, కెల్లా సూర్యచంద్రరావు, ఆలమూరి అర్జున్ రావు, పెసల వెంకటేశ్వరరావు, బొల్లం శీను, పగడపు తాతారావు, ఆర్విఎస్ఎస్ గుప్త, వబిలిశెట్టి గంగాధరరావు, పోలిశెట్టి సాయి కృష్ణ, బొడ్డు ప్రసాదు బల భద్ర వెంకట సత్యనారాయణ గుప్తా, గ్రంధి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ రవీంద్రభారతిలో కృష్ణాష్టమి ఉత్సవాలు సంస్కృతి, ఆనందం కలయిక





కాకినాడ ,ఆగస్టు 16,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

స్థానిక జగన్నాథ పురం రవీంద్రభారతి పాఠశాల ఆవరణలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఎంతో వైభవంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. విద్యార్థులకు పాఠ్యపుస్తకాల జ్ఞానంతో పాటు భారతీయ సంస్కృతి, సాంప్రదాయ విలువలను పరిచయం చేస్తూ పెంచడంలో ఈ పాఠశాల ఎప్పుడూ ముందుంటుందని నిర్వహకులు పేర్కొన్నారు. విలువలకు నిదర్శనంగా ఈ వేడుకలు నిర్వహించారు. ఉత్సవ వేదికను సాంప్రదాయ పూలదండలతో, మామిడి ఆకులతో అలంకరించారు. చిన్నారులు పసిప్రభువులైన గోపికలుగా, బాలకృష్ణులుగా వేషధారణ చేసి వేదికపై కనిపించగానే అందరి మనసులను దోచేశారు. కొందరు మకరందంతో కృష్ణుడి మకుటాలు ధరించగా, మరికొందరు వెన్నకుండలు మోస్తూ, వేణువులు పట్టుకుని ఆడిపాడారు. సాంప్రదాయ కీర్తనల స్వరాల మధ్య చిన్నారులు కృష్ణలీలలను ప్రతిబింబించే నృత్యాలు చేశారు. 'యశోదా మైయా' నుంచి 'చిన్న చిన్న కృష్ణుడి' వరకు పలు పాటలకు విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులను, ఆహూతులను మంత్ర ముగ్ధులను చేశాయి. ప్రతి ప్రదర్శన అనంతరం ప్రేక్షకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతిని పిల్లలకు చిన్న వయసులోనే పరిచయం చేస్తే, ఆ విలువలు జీవితాంతం నిలుస్తాయని పేర్కొన్నారు. డీఐ ఉత్తమ్ చంద్ చిన్నారులకు కృష్ణాష్టమి పుట్టుక, శ్రీకృష్ణుడి అవతార ప్రాధాన్యత, ఆయన గోపికలతో గడిపిన బాల్యమాధుర్యం వంటి అంశాలను సులభంగా, ఆసక్తికరంగా వివరించారు. తరువాత విజేతలైన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిజిఎం వసంత, ఏజిఎం వెంకటేష్, జీఎం రమ్య, కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు ఈ ఉత్సవాలను అభినందిస్తూ, పాఠశాల నిర్వహణ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు తరచుగా చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలు కేవలం వినోదం మాత్రమే కాకుండా, చిన్నారులకు సాంప్రదాయ భావజాలం, భక్తి, సామూహికతను పరిచయం చేసినవిగా నిలిచాయి.

# కలెక్టర్ చే ఆవార్డును అందుకున్న గాంధీ

ఏలూరు, ఆగస్టు16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి):



ఇక్కడికి దగ్గరలోని సోమవారపాడు గ్రామంలో పశుసంవర్ధక శాఖ సహాయకుడిగా పనిచేస్తున్న టి. గాంధీ ఏలూరు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ఆయన యానిమల్ హస్బండరీ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గా సేవలను అందిస్తున్నారు. మొన్న జరిగిన ట్రాన్స్ఫర్స్ లో ఆయన సోమవారపాడు వచ్చారు. అంతకు ముందు ముండూరు గ్రామంలో పనిచేశారు. అప్పట్లో ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు. 24 ఐ 7 పద్ధతిలో ముండూరు గ్రామ ప్రజలకు ఆయన అందుబాటులో ఉండేవారు. ఐదు సంవత్సరాల ఎనిమిది నెలలు ఆయన అక్కడ పని చేశారు. జీవ కారుణ్యం పట్ల ఆయనకు మక్కువ ఎక్కువ. మూగజీవాలకు సేవ చేయాలన్నది ఆయన తపన. ఆవులు, గేదెలు, మేకలకు, కుక్కలకు నూటికి నూరు శాతం వ్యాక్సినేషన్ను ఆయన చేశారు. రైతులు పిలిచిందే తడవుగా ఆయన పొలాలకు, ఇళ్లకు వెళ్లి మూగజీవులకు సేవ చేశారు. గేదెలు, ఆవులకు గర్భ నిర్ధారణ, చూడు పరీక్షలు, డెలివరీ ఆయన దగ్గర ఉండి చూసుకునేవారు. ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించింది. జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆయనకు జిల్లాలో ఉత్తమ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ గా గౌరవించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.

# హరేరామ హరేకృష్ణ నామమే సుఖాల రుగ్మతలకు మూలం

## - భీమవరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



భీమవరం ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

హరేరామ హరేకృష్ణ నామమే సుఖాల రుగ్మతలకు పరిష్కారమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, హరేరామ మూమెంట్ అక్షయ పాత్ర అధ్యక్షులు వంశీధర్ దాసు అన్నారు. భీమవరం ఆనంద పంక్షన్ హాల్లో ఉద్దరాజు ఆనందరాజు పౌండేషన్ అధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి శ్రీకృష్ణుని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ నాగరాణి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ భగవద్గీత మానవుని మనుగడకు మార్గదర్శకమని అన్నారు. వంశీదర్ దాసు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ మనందరి బాధ్యత అని, రాగద్వేషాలకు అతీతంగా జీవనం సాగించినప్పుడే మానవ జన్మకు సార్థకత చేకూరుతుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు అన్నపూర్ణమ్మ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆనందరాజు పౌండేషన్ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథ్ రాజు, విజయవాడ గోకుల క్షేత్రం సభ్యులు మహత్రవ దాసు మాట్లాడుతూ విజయవాడ హరేకృష్ణ గోకుల క్షేత్రం వారి సమక్షంలో వేడుకలను కోలాహలంగా నిర్వహించామని, ఉదయం స్వామివారి దర్శనం, లక్ష పుష్పార్చన, ఉంజల సేవ, మహా మంగళ హారతి, నామ సంకీర్తన తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. వేడుకల కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, దాయన చంద్రాజి, పైడిరాజు మాట్లాడుతూ బాలలకు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగంలో శ్రీకృష్ణుని వేషధారణలు, చిత్రలేఖనం, స్వామి కీర్తనలు, క్లాసికల్ డాన్స్, శ్లోకాలు, పెయింటింగ్ పోటీలను నిర్వహించామని, జిల్లా నలుమూల నుంచి 350 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో డా జి గోపాలరాజు, డా బి వెంకటేశ్వరరావు, డా సాయి రాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారపు పేటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఓఓరాజమహేంద్రవరం, ఆగస్టు 16(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

స్థానిక 28వ వార్డు మంగళవారపు పేటలో వైసిపి యువజన విభాగం సిటీ అధ్యక్షుడు బిల్డర్ చిన్న, కటకం చిన్న , కొంతమూరు శ్యాం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీ , వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేసారు. ఇందులో పాల్గొన్న సుమారు 200మంది మహిళలకు చీరలు, స్వీట్స్ పంపిణీ చేసారు. అలాగే వచ్చిన విద్యార్థులకు పుస్తకాలూ, పెన్నులు, పలకలు, మిఠాయిలు,చాకోలెట్స్ పంపిణీ చేసారు. సప్పా ఆదినారాయణ, గుర్రం గౌతమ్, రాఘవ, మజ్జి అప్పారావు, సత్తిరాజు, బూర కనకలింగేశ్వరరావు , సూర్య, వార్డు వైసిపి అధ్యక్షురాలు కొసన కనకదుర్గ, ఉపాధ్యక్షురాలు కటకం కృష్ణవేణి, నీలిమాదేవి, ప్రకాషిణి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

## - అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం, ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వాతావరణ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ విపత్తుల నిర్వహణ స్పందన సంస్థ వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం ఆయన జిల్లా స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని డ్రైన్లు, కాలువల్లో పూడికలు తొలగించాలని ఆదేశించారు. సముద్రంలోకి చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల వివరాలు తెలుసుకుని వారిని వెనుకకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రానున్న రెండు రోజులు మత్స్యకారులు ఎవరు సముద్రంపై వేటకు వెళ్ళొద్దన్నారు. జిల్లాలోని ప్రజలు అత్యవసర పరిస్థితులు ఉంటే మాత్రమే బయటకు రావాలని, అదేవిధంగా ఎటువంటి ప్రయాణాలు చేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కోనసీమ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ కు (08856 293104) ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. అలాగే డివిజన్ స్థాయిల్లో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో భవన స్థితిగతులను పరిశీలించి శిధిలావస్థలో ఉన్న భవనాలు ఉంటే విద్యార్థులను తరలించాలని స్పష్టం చేసారు. అందరూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని రెవిన్యూ, పోలీస్, ఎలక్ట్రికల్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# గౌతు లచ్చన్న జీవితం యువతరానికి ఆదర్శం

## - కలెక్టరేట్ లో ఘనంగా గౌతు జయంతి వేడుకలు



అమలాపురం, ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :

ఉత్తర కోస్తాలో ఉదయించిన ప్రజా సూర్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అని కలెక్టరేట్ పరిపాలన అధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. శనివారం అమలాపురం కలెక్టరేట్ లో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జన్మదిన వేడుకలను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిపాలనాధికారి మాట్లాడుతూ గౌతు లచ్చన్న స్వాతంత్ర్య సమరయోధుడిగా, పోరాటాలకు మారు పేరుగా, బ్రిటీష్ పాలకులపై తిరగబడ్డ సర్దార్ లచ్చన్నగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. సర్దార్ వల్ల భాయ్ పటేల్ తర్వాత సర్దార్' అనే బిరుదు పొందిన రెండవ వ్యక్తిగా ప్రసిద్ధి చెందారన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని పలుమార్లు జైలు జీవితం గడిపారన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనపై కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేయడంతో అజ్ఞాతవాసంలో ఉండి కూడా కార్యకలాపాలు సాగించారన్నారు. హైకోర్టులో కొట్టి వేయబడిన ఓబీసీ కోట పునరుద్ధరణకు పాటుపడ్డారన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న దాదాపు 35 సంవత్సరాల పాటు చట్ట సభలకు ఎన్నికయ్యారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గాల్లో మంత్రిగా సేవలందించారన్నారు. జమీందారీ, ఇనాందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా అనేక రైతు ఉద్యమాలను నడిపారన్నారు.ఆయన జీవిత%శీ% యువతరానికి ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులు కల్పవల్లి అనురాధ, గౌరీ కాత్యాయని, సి. హెచ్.సాయిరాం, సి. హెచ్.రాధాకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# మందేశ్వర స్వామికి విశేషంగా తైలాభిషేకాలు

కొత్తపేట, ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :



కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేకువజామునుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని శనిదోష నివారణకు తైలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేశారు. కొత్తపేట జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు కుటుంబ సమేతంగా స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించి అన్న ప్రసాదం స్వీకరించారు. శనివారం తైలాభిషేకాల ద్వారా రూ.1,57,885, అన్న ప్రసాదం విరాళాలుగా రూ.33,695 వెరసి రూ.1,91,581 ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారి సురేష్ బాబు తెలిపారు

# నిర్వాసిత కాలనీలను సందర్శించిన సిపిఎం బృందం...

## -నిర్వాసితుల సమస్యల వెంటనే పరిష్కరించాలి..-సిపిఎం ఆల్ ఇండియా సెక్రటరీ ఎంఏ.బేబీ డిమాండ్..





దేవీపట్నం,న్యూస్ రైట్.

పోలవరం ముంపు ప్రజల కోసం నిర్మించిన పునరావాస కాలనీలలో వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని,తక్షణమే చర్యలు చేపట్టాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని సిపిఎం ఆల్ ఇండియా సెక్రెటరీ ఎంఎ.బేబీ హెచ్చరించారు.శనివారం దేవీపట్నం మండలం తాళ్లూరు,నాగులపల్లి పునరావాస కాలనీలో ఎంఎ.బేబీ పర్యటించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ%ఔ% వేల కుటుంబాలు పోలవరం ప్రాజెక్టు కారణంగా మునిగిపోతున్నాయన్నారు.నిర్వాసితుల్లో 85 శాతం మంది ఆదివాసీలు ఉన్నారని తెలిపారు.పోలవరం నిర్వాసితులందరికీ గౌరవప్రదమైన పునరావాసం కల్పించాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉందని,కానీ సుదీర్ఘకాలంగా పూర్తి నిర్లక్ష్యం జరిగినట్లు స్పష్టమవుతుందని అన్నారు.నిర్మాణాల్లో నాణ్యత లోపం కారణంగా వర్షాలకు స్లాబులు నుంచి నీళ్లు కారిపోతున్నాయని,మరుగుదొడ్లు కూడా సక్రమంగా నిర్మించలేదని,తాగునీటి సౌకర్యము పూర్తిస్థాయిలో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు.ఉపాధి కోసం ప్రతిరోజు 30 నుంచి 40 కిలోమీటర్లు నడకన వెళ్లాల్సిన దుస్థితి ఇక్కడి ప్రజలకు నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించినప్పటికీ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదు అని అన్నారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ,పునరావాస గృహాలకు అర్హులైనవారు సైతం దూరమయ్యారని వివరించారు.వీటన్నిటినీ సిపిఎం రాష్ట్ర కమిటీ ఇప్పటికే ఆందోళన రూపంలో ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిందని,ఇప్పటికైనా తక్షణమే బాధ్యతాయుతంగా ప్రభుత్వం స్పందించాలని బేబీ డిమాండ్ చేశారు.అనంతరం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం మాట్లాడుతూ...పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టంను అమలు చేయడంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి అని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.55 వేల కోట్లు కాగా,ప్రజల పునరావాసానికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేయాల్సింది ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులతో కూడిన పునరావాసం కల్పించాల్సిన బాధ్యతను గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను పరిశీలిస్తామని ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు.ప్రజల సమస్యలు విన్నవించుకునేందుకు నోడల్ అధికారి సైతం అందుబాటులో లేరని చెప్పారు.ఈ నేపథ్యంలో పోలవరం నిర్వాసితులు జీవచ్ఛవాల్లా బతుకుతున్నారని అసహనాన్ని వ్యక్తం చేశారు.పాలక ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సురేంద్ర,అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం కార్యదర్శి బి.కిరణ్,తూర్పుగోదావరి జిల్లా సిపిఎం కార్యదర్శి టి.అరుణ్,సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు లోతా.రామారావు,తదితరులు పాల్గొన్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

ఆదివారం 17 ఆగస్టు 2025


# సంధిపూడిలో కృష్ణాష్టమి వేడుకలు



**ఆలమూరు, ఆగష్టు 16(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలమూరు మండలం సంధిపూడిలో వేంచేసియున్న శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయం లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.శుక్రవారం రాత్రి శ్రీ కృష్ణ తత్వం -భగవద్గీత అంశం పై శ్రీ గొట్టుముక్కల వేంకట నరసింహ శాస్త్రి గారిచే ప్రవచన కార్యక్రమమం జరిగింది.భగవద్గీత భారతీయులకే గాక అంతర్జాతీయ సంస్థల చే గుర్తించబడిన అద్భుతమైన వ్యక్తిత్వ వికాస గ్రంధమని ప్రవచనాలు లు శాస్త్రి కొనియాడారు.తొలుత శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణ తో చిన్నారులు అందరినీ అలరించారు.ప్రవచనకర్త నరసింహ శాస్త్రి గ్రామపెద్దలు దొడ్డా సుబ్బారావు, సూరపురెడ్డి బాబ్జీ, సూరపురెడ్డి గోపాలకృష్ణ,మోటిపల్లి సత్యనారాయణ,సూరపురెడ్డి వెంకన్న తదితరులు ఘనంగా సత్కరించారు.

# చెయ్యేరు లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కాట్రేనికోన, ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ బాలు యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ ఆరాధ్య కుల దైవం శ్రీకృష్ణ పరమాత్ముడు జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో స్థానిక యువకులు రక్తదానం చేయగా, పలువురు బాలు ప్రయత్నాన్ని అభినందించారు. ఉదయం శ్రీకృష్ణ పూజతో మొదలైన వేడుకలలో చిన్నారులు ప్రదర్శించిన మురళి కోలాటం భక్తులను మంత్రముగ్దలను చేసి విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ సెంటర్ సిబ్బంది దొడ్డా కాశీ, శేఖర్, రమణమూర్తి సహకారంతో బ్లడ్ క్యాంపు నిర్వహించారు. రాత్రి ఉట్ల సంబరతో యాదవుల నృత్యలతో ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో కాట్రేనికోన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, చెయ్యేరు సొసైటీ అధ్యక్షులు చవటపల్లి శ్రీను, చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, ఉపసర్పంచ్ నారాయణ మూర్తి (సియం), జిల్లా యాదవ్ సంఘం గౌరవ అధ్యక్షులు కోరశిఖ సుబ్రహ్మణ్యం మాస్టారు, మట్టా రాంబాబు, జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు కానుబోయిన దుర్గాప్రసాద్, కోరిశిఖ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**అనపర్తి, ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



స్థానిక సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీ బాల రాజేశ్వరి పీఠంలో, కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం బృందావనం తలపించే రీతిలో మొక్కలతో పువ్వుల తోరణాలు అల్లికలతో, నెమలిపించాలతో పలు కృష్ణుడి విగ్రహాలతో గీతా మకరందం,భగవద్గీత పుస్తకాలతో అందంగా అలంకరించారు. హాజరైన భక్తులకు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి సురేష్ శర్మ కృష్ణాష్టమి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామమోహన రావు దంపతులు దుర్గా మహాలక్ష్మి రెడ్డి సతీష్ నల్లమిల్లి వీర్రెడ్డి పలువురు స్కూల్ విద్యార్థులు తదితరులు దర్శించుకున్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాల సాధనకు కృషి చేయాలి



**కొత్తపేట, ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

సమాజ అభ్యున్నతికి సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. కొత్తపేట ఆర్.ఎస్ బీసీ కన్వెన్షన్ హాలు వద్ద సర్దార్ గౌతు లచ్చన్న116వ జయంతి వేడుకలను శనివారం మండల శెట్టిబలిజ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, సంఘ ప్రతినిధులు గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో మండల శెట్టి బలిజ సంఘ అధ్యక్షుడు కముజు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుబ్బల సత్తిపండు, ట్రెజరర్ కుడుపూడి వెంకటేశ్వరావు, బొంతు గౌరి శంకర్, బొక్కా సుబ్రహ్మణ్యం, కుడుపూడి వెంకటేశ్వరావు, ముషిని వెంకటరమణ, యనమదల శ్రీనివాసరావు, కడలి భీమరాజు, యనమదల వెంకటేష్, కముజు తాతాజీ, కొప్పిశెట్టి వెంకటేశ్వరావు, దూనబోయిన ప్రదీప్, దంగేటి సాయి, కొప్పిశెట్టి శ్రీరామ్, సూరంపూడి వినయ్, గుత్తుల భవానీ శంఖర్, ద%శీ%గేటి జయ శివనారాయణ, వాసంశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**- కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు - కండక్టర్ గా మారి టిక్కెట్లు పంచిన ఎమ్మెల్యే బండారు**







**రావులపాలెం, ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని, మహిళలంతా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం ఆర్టీసీ డిపో పరిధిలో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. రావులపాలెం బస్ స్టేషన్ వద్ద ఆర్డీవో శ్రీకర్, డిపో మేనేజర్ కుమార్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం మహిళలతో కలిసి బస్సులో కొంత దూరం ప్రయాణించి స్త్రీ శక్తి పథకం నిబంధనలను వివరించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కండక్టర్ గా మారి స్వయంగా టిక్కెట్లు అందజేసి మహిళల్లో ఉత్సాహం నింపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 11,500 ఆర్టీసీ బస్సుల్లో 8,500 బస్సుల్లో మహిళలకు ఉచితం వర్తిస్తుందని, కేవలం 3000 బస్సుల్లో మాత్రమే వర్తించదని చెప్పారు. ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తదితర కూటమి నాయకులు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి

**- సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

"స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు కాపరి, ప్రజా నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న గారి సేవలు తెలుగు ప్రజలలో చరిత్రగా చిరస్థాయిగా నిలిచిపోతాయని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన కృషి వల్లే రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాల హక్కులు రక్షింపబడ్డాయి. సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన లచ్చన్న గారి ఆలోచనలు ఈనాటి తరాలకు మార్గదర్శకాలు. ప్రజాసేవకుడిగా ఆయన చూపిన నిజాయితీ, త్యాగం, ధైర్యం ప్రతి నాయకుడికి ఆదర్శం కావాలి. రాష్ట్ర అభివృద్ధిలో ఆయన కలలు సాకారం చేయడానికి కృషి చేస్తాం. సర్దార్ గౌతు లచ్చన్న గారి 116వ జయంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను అని మంత్రి తెలిపారు."

# సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివి

**- కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు**





**కొత్తపేట, ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సర్దార్ గౌతు లచ్చన్న దేశానికి అందించిన సేవలు మరువలేనివని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా శనివారం కొత్తపేట మండలం వాడపాలెంలోని కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో మారుమూల బారువ గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన గౌతు లచ్చన్న మన దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ, పటేల్, ఆచార్య ఎన్.జి.రంగా వంటి నాయకులతో కలిసి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేశారన్నారు. ఆంగ్లేయుల కాలంలో తనదైన పోరాటాలతో జైలు జీవితం సైతం అనుభవించి ఉక్కు మనిషిగా పేరు పొందారని గుర్తు చేశారు. భారతదేశంలో సర్దార్ అనే బిరుదు ఇద్దరికీ మాత్రమే ఉండగా వారిలో ఒకరు సర్దార్ వల్లభాయ్ పటేల్ కాగా రెండవ వారు సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు. లచ్చన్న బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతగానో తపించేవారని ఆయన కొనియాడారు. కొత్తపేట నియోజకవర్గంతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తనపై ఆయన అభిమానం, వాత్సల్యం చూపేవారని పాత రోజుల్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్, మిద్దే ఆదినారాయణ, గనిశెట్టి వీరేష్, బొక్కా ప్రసాద్, బండారు రాజేష్, గుబ్బల మూర్తి, మెర్ల గోపాలం, కడలి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుల త్యాగాల ఫలితమే స్వాతంత్రం.

**-బుద్ధ విహార్ పార్క్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..- టిడిపి హయాంలో ప్రారంభించిన పార్క్ ను కూటమి ప్రభుత్వం - అభివృద్ధితో పాటు మౌలిక వసతులు కల్పించాలని -శిధిలమవుతున్న బుద్ధుడు విగ్రహాన్ని రిపేర్ చేయాలని కోరిన..-అన్నమ్మ ఘాటీ బుద్ధ విహార్ పార్క్ వాకర్ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు.**



**కాకినాడ న్యూస్ రైట్ (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

ఎంతోమంది మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్రమని బుద్ధ విహార్ పార్క్ వాకర్ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ నగరం అన్నమ్మ ఘాటీ సెంటర్ లో గల బుద్ధ విహార్ పార్క్ లో వాకర్స్ సభ్యుల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వాకర్ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు డోకుబుర్ర భద్రం మాస్టర్ మాట్లాడుతూ 2016నవంబర్ 16న టీడీపీ ప్రభుత్వం హయంలో డిప్యూటీ సీఎం నిమ్మకాయల చిన రాజప్ప, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పార్క్ ని ప్రారంభించారన్నారు. ప్రశాంతత కోరుకునే వాకర్స్ కు, ప్రతి ఒక్కరిలో శాంతి నెలకొల్పే విధంగా బుద్ధుడు సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేలా బుద్ధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో వేసిన సిమెంట్ బల్లలు, వాకింగ్ ట్రాక్లను పునరుద్ధరించి, వర్షం సమయంలో ఉండేందుకు షెడ్ లు నిర్మించి, మహిళలకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని వాకర్ సభ్యులు కోరుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, మున్సిపల్ కమిషనర్ అన్నమ్మ ఘాటి బుద్ధ విహార్ పార్క్ అభివృద్ధితో పాటు కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు యల్లపు వెంకటరమణ, మోజేష్, డేవిడ్ రాజు, పాలిక నాని, కుమార్, నారాయణ, వెంకట్రావు, చంద్రశేఖర్ మహిళలు విజయలక్ష్మి, భగవతి, వరలక్ష్మి, రాత్రి, పగలు కాపల దారులు వినాయక రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ఉద్ధృతి.. గండి పోశమ్మ దర్శనాలు నిలిపివేత

**దేవీపట్నం,న్యూస్ రైట్.**



గోదావరి నదిలో వరద ఉధృతి పెరగడంతో దేవీపట్నం మండలం గొందూరు గ్రామంలోని స్వయంభూ శ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద ప్రవాహం తీవ్రంగా ఉంది.ఆలయ ప్రాంగణం,పరిసర ప్రాంతాలన్నీ వరద నీరు,బురదతో నిండిపోవడంతో భక్తుల దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు ప్రకటించారు.గోదావరి ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో భక్తులు,ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలయం వద్దకు రావొద్దని,అలాగే గోదావరి తీర ప్రాంతాలకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు.ఫోటోలు,సెల్ఫీలు తీయడానికి గానీ లేదా ఇతర కారణాలతో గోదావరి దరిదాపుల్లోకి వెళ్లడం అత్యంత ప్రమాదకరమని స్పష్టంచేశారు.దర్శనాలు తిరిగి ప్రారంభించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

ఉభయ గోదావరి

https://epaper.teluguraastram.com

అమలాపురం ఆగస్టు 15, ఆదివారం 2025



# తెలుగు భాషా దినోత్సవ సంబరాలకు ఆహ్వానం.లిమన్యం కవి నూనె రమేష్

వి ఆర్ పురం ఆగస్టు 17 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



మన్యం కవి నూనె రమేష్ కు తెలుగు భాష సంబరాలకు ఆహ్వానం శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక వ్రతువులో భాగంగా తెలుగు భాషా, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . ఈ నేపథ్యంలో.శ్రీశ్రీ కళావేదిక ఆగస్టు 31-2025 ఆదివారం - కొత్త రఘురామయ్య కాలేజీ ఆడిటోరియం- నరసరావుపేట- పల్నాడు జిల్లా లో తెలుగు భాషా దినోత్సవ సంబరాలకు మన్యం కవి నూనే రమేష్ కు ఆహ్వానం అందినట్లు తెలిపారు .వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి గారి జయంతిని పురస్కరించుకుని తెలుగు సాహిత్య సేవలను గుర్తించి తెలుగు భాషా పరిరక్షణలో చేస్తున్న కృషికి గుర్తింపుగా పల్నాడు జిల్లా - నరసరావుపేటలో జరిగే తెలుగుభాషా దినోత్సవ సంబరాలులో "తెలుగు తేజం"తెలుగు భాషా సేవా పురస్కారానికి ఎంపిక చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు ఆహ్వానం అందటం పట్ల నూనె రమేష్ స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు భాషా దినోత్సవ సంబరాలు విజయవంతం కావాలని అభిలషించారు. ఈ కార్యక్రమం లో పాల్గొనే అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళావేదిక చెర్మెన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ మహిళా అధ్యక్షురాలు జి ఈశ్వరిభూషణం కు ధన్యవాదములు తెలియజేసారు.

# సూపర్‌సిక్స్‌లో స్త్రీశక్తి పథకం అమలు





రాజమహేంద్రవరం, ఆగస్టు 16(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలులో భాగంగా ఆగష్టు 15, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మహిళలకు ఉచిత బస్సు పథకం 'స్త్రీ శక్తి' పథకాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికి, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. స్థానిక రాజమహేంద్రవరం బస్‌కాంప్లెక్స్‌లో ఉచిత బస్సును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తుందన్నారు. అందులో భాగంగా ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించుకోవడం జరిందన్నారు. ఈ పథకం మహిళా మణులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనుభవజ్ఞుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు బాటలు వేస్తున్నామన్నారు. అందులో భాగంగా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అనేక విధాలుగా చేయూతను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమహేంద్రవరం సిటీ, రూరల్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కలెక్టర్ పి ప్రశాంతిలు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసి బస్సులో ప్రయాణం ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మహిళా నాయకులు, ఆర్టీసి అధికారులు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా గోకులంలో కృష్ణాష్టమి వేడుకలు..





కాకినాడ ఆగస్టు 16(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో అత్యంత ప్రాచీనంగా గుర్తింపు పొందిన కాకినాడ గోకులంలో కృష్ణాష్టమి వేడుకలు గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. గోకులం వ్యవస్థాపకులు, ఎన్.సి.ఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత నారాయణం మురళీ ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా నారాయణం మురళీ మాట్లాడుతూ గోకులం స్థాపించి సుమారు 17 ఏళ్ళు అవుతోందని. అప్పటి నుంచి ప్రతి ఏడాది వేడుకల వైభవం పెరుగుతూ వస్తోందన్నారు. కృష్ణ భగవానుని దర్శనం కోసం వచ్చే భక్తుల సంఖ్య కూడా అంతకంతకు అధికమవుతోందని తెలిపారు. భక్తులతో కళకళలాడిన గోకులంలో రాత్రంతా కీర్తనలు, భజనలు, హారతులు సాగాయి. శిశు కృష్ణుడి వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. దాహి హండి కార్యక్రమం వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తెచ్చింది. మానవ పిరమిడ్ రూపంలో యువకులు పాల్గొని మట్టి కుండ పగులగొట్టడం భక్తులను ఉత్సాహపరిచింది.కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా గోకులం పరిసరాలు పుష్పాలంకరణలు, విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబయ్యాయి. భక్తులు చరణామృతం స్వీకరించి ఆనందభరితులయ్యారు.సంవత్సరం తర్వాత సంవత్సరం భక్తుల హాజరు పెరుగుతుండటంతో కాకినాడ గోకులం జిల్లా లోనే కాకుండా రాష్ట్ర స్థాయిలోనూ కృష్ణాష్టమి వేడుకలకు ప్రధాన కేంద్రంగా అవతరించింది.

# మంత్రి నారా లోకేష్ తో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భేటీ.

-ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని సమస్యలు యువనేత దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ మహేష్ కుమార్.-ఆయా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.-ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్.







ఏలూరు,ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలో ఆయన నివాసంలో కలిశారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలు పై చర్చించి మంత్రి లోకేష్ కు వినతిపత్రం అందించారు.వేలేరుపాడులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, నూజివీడు ఐఐఐటి కి రూ: 12.17 కోట్లు, ఏలూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ: 12.60 కోట్లు, ఏలూరులోని జిల్లా గ్రంధాలయ సంస్థకు కొత్త భవనం నిర్మాణం కోసం రూ: 3 కోట్లు మంజూరు చేయవలసిందిగా ఎంపీ కోరడం జరిగింది. అంతేగాకుండా, వెనుకబడ్డ గిరిజన ప్రాంతం కొయ్యలగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఒక ఫైర్ స్టేషన్ కూడా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి నారా లోకేష్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.?వీటితోపాటు మరికొన్ని అంశాలను కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు ఎంపీ పుట్టా మహేష్. వీటిలో %జవీ=ఖీ% నిధుల విడుదలలో ఆలస్యం, పామాయిల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ, కోకో రైతుల సమస్య, సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ కి కొల్లేరు రిపోర్ట్ అందించటం, పెండింగ్ లో ఉన్న సత్యసాయి (%జూఔ%) స్కీమ్ వర్కర్ల జీతాలు, వంటి మరికొన్ని విషయాలను మంత్రి నారా లోకేష్ దృష్టికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీసుకెళ్లారు.అనంతరం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని మంత్రి నారా లోకేష్ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు బహుకరించడం జరిగింది.విషయాలను వివరంగా అడిగి తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని, వీలైనంత త్వరలో అన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ ఒక ప్రకటన లో తెలిపారు.

# వైభవంగా ఇంద్రపాలెంలో కృష్ణాష్టమి వేడుకలు





కాకినాడ ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఇంద్రపాలెం గ్రామం శనివారం ఉదయం నుండి రాత్రి వరకు కన్నుల పండుగలా మారింది. మాసుమేను గంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆధ్యాత్మికత, ఆనందం, సాంప్రదాయ వైభవం కలగలిపి భక్తులను అలరించాయి. గ్రామం అంతా పండుగ వాతావరణంలో మెరిసిపోయింది. విద్యుత్ దీపాల వెలుగులతో మెరిసే అలంకరణలు, భారీ సౌండ్ సిస్టమ్‌లో భజనల గోష, "గోవిందా గోపాలా" అంటూ చిన్నారుల కిలకిలరావాలు కలిసి ఆ ప్రాంగణాన్ని ఉత్సవ క్షేత్రంలా మార్చాయి. రంగురంగుల వేషధారణలతో చిన్నపిల్లలు గోపికలుగా, గోపాలకులుగా, యశోదమ్మగా వేషం వేసి రాధాకృష్ణ లీలలు ప్రదర్శించడం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందిఈ వేడుకలకు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ పేరబాత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ దంపతులు, టిడిపి రూరల్ కో కోఆర్డినేటర్ కటకం శెట్టి బాబీ వంటి ప్రముఖులు హాజరై భక్తులతో కలిసి కృష్ణ భగవానుడిని దర్శించుకున్నారు. వారి రాకతో వేడుకలకు మరింత విశిష్టత చేకూరింది.భక్తుల రద్దీతో ప్రాంగణం కోలాహలంగా మారగా, అన్నదానం, పంచామృత ప్రసాదం భక్తులకు అందించడం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత సుగంధభరితం చేసింది. గ్రామీణ ప్రాంతంలో ఈ రీతిగా ఆధ్యాత్మికతతో కూడిన ఉత్సాహభరిత వేడుకలు జరగడం చూసిన ప్రతి ఒక్కరు మంత్ర ముగ్ధులై ఇది నిజంగా కన్నుల వైకుంఠం అని ప్రశంసించారు.

# ప్రతిభను ప్రోత్సహించడం సామాజిక బాధ్యత

- ప్రతిభ చాటిన పదో తరగతి విద్యార్థులను అభినందించి ప్రతిభ పురస్కారాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రతిభను ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం తుందుర్రు జెడ్పీ హైస్కూల్లో 2024-25 విద్య సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. మాజీ సర్పంచ్ ఆరేటి వెంకటేశ్వర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు తుందుర్రు గ్రామ సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీర స్వామినాయుడు ( పెద్దబ్బు), వారి కుటుంబ సభ్యులు పదో తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు గంగరాజు సుస్మిత ( 554) రూ 10 వేలు, చీడే భవ్య ప్రశాంతి ( 553) రూ 6 వేలు, రేవులగడ్డ సంగీత (541) రూ 4 వేలు చొప్పున ఎమ్మెల్యే అంజిబాబు ప్రతిభ పురస్కారాలను అందించారు. అదే విధంగా గంధం శ్రీరామ చంద్రమూర్తి, భార్య స్వర్గీయ గంధం ఝాన్సీ సీతారత్నం దేవి జ్ఞాపకార్థం వారి అల్లుడు ఆరేటి వెంకట సత్యనారాయణ (బాబులు) పదవ తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విధ్యార్థులు గంగరాజు సుస్మిత ( 554) రూ 5 వేలు, చీడే భవ్య ప్రశాంతి ( 553) రూ 3 వేలు, రేవులగడ్డ సంగీత (541) రూ 2 వేలు చొప్పున ఎమ్మెల్యే అంజిబాబు ప్రతిభ పురస్కారాలను అందించారు. ప్రతిభావంతులను ప్రోత్సహించి ఇటువంటి ప్రతిభ పురస్కారాలను అందించడం గొప్ప విశేషమని దాతలను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

- శ్రీకృష్ణునికి సంప్రదాయబద్ధంగా తులసిపత్రి పూజ

భీమవరం ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



భీమవరం 17వ వార్డు బంట్రోతు వారి వీధిలోని శ్రీవేణుగోపాల స్వామి మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. శనివారం ఆలయ కమిటి పర్యవేక్షణలో సంగినేడి దుర్గారావు దంపతులచే ఆలయ అర్చకులు శ్రీకృష్ణునికి పంచామృతాలతో అభిషేకాలు, మేదూరి చంద్రశేఖర్ దంపతులచే తులసి పత్రి పూజ నిర్వహించారు. నాలుగు రోజులపాటు శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని, ఈనెల 17న శ్రీవెంకటేశ్వర స్వామి వారి కథ, 19న అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులందరూ స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన కంతేటి



భీమవరం ఆగస్టు 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ను భీమవరం శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి మందిర చైర్మన్ కంతేటి వెంకటరాజు విజయవాడలో కలిశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆహ్వానితులుగా వెళ్లడం జరగడం జరిగిందని, అనంతరం జరిగిన గవర్నర్ తేనేటి విందులో పాల్గోవడం జరిగిందని వెంకటరాజు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో జరిగే నిత్య పూజ కార్యక్రమాలు, నిరంతరం చేస్తున్న సేవా కార్యక్రమాలను, ఇటీవలే అందుకున్న ఉత్తమ సేవా పురస్కారాల వివరాలను గవర్నర్ కు వివరించారు. త్వరలో ఆలయంలో జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని వెంకటరాజు గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కోరారు.

# ప్రగతిలో కృష్ణాష్టమి కోలాహలం

కాకినాడ ఆగస్టు 16 ,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కృష్ణాష్టమి సందర్భంగా ప్రగతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు వినూత్న రీతిలో నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ పూర్ణచంద్రరావు, డైరెక్టర్ హిమబిందు ల స్వీయ పర్యవేక్షణలో శ్రీకృష్ణ రాధా వేషధారణలో చిన్నారుల ప్రదర్శన అందరిని అలరించింది. డైరెక్టర్ హిమబిందు మాట్లాడుతూ పండుగల సంస్కృతి సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేసే కార్యక్రమంలో భాగంగా ఇటువంటి వేష ధారణ పోటీలను నిర్వహిస్తూ ఉంటామన్నారు .పేరెంట్స్ కూడా హిందూ పండుగల విశిష్టతను పిల్లలకు అలంకరణ రూపంలో ముస్తాబు చేయడం ద్వారా పిల్లలకు కూడా పండుగలు వాటి భావము అర్థం చేసుకోవడానికి వీలుంటుంది అన్నారు. చిన్నపిల్లలకు శ్రీ కృష్ణ రూపము బాలికలకు రాధా వేషము వేయడం ,ఉట్టిని కొట్టే వేడుకను కూడా పిల్లలతోనే నిర్వహించడం జరిగిందని హిమబిందు తెలిపారు. విద్యతోపాటు పండుగల ధర్మాన్ని కూడా బోధించడం వల్ల నేటి తరానికి ఎంతో ఉపయోగపడుతుందన్న అభిప్రాయంతో పేరెంట్స్ సహకారంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. టీచర్స్ కూడా ఎంతో శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేశారని వారందరినీ హిమబిందు అభినందించారు . విజేతలందరికీ హిమబిందు చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ వి వి ఎస్ లక్ష్మి తో పాటు టీచర్స్ పాల్గొన్నారు

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## విలీన మండలాలకు స్త్రీ శక్తి ఫ్రీ బస్సు లేదు

**కూనవరం, ఆగస్టు16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఆర్టీసీ ద్వారా రాష్ట్రంలో ఐదు సర్వీసులు ఉచితంగా తిరిగేందుకు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించి మహిళలందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. దానికి రాష్ట్రమంతా మహిళలు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందనలు కుడా తెలియజేస్తున్నారు. అయితే పోలవరం విలీన మండలాలైన వి ఆర్ పురం, కూనవరం, ఎటపాక, చింతూరు మండలాలకు ఈ సౌకర్యం లేక మహిళలు ఇబ్బందికి గురవుతున్నారు. ఇదేమిటి అని అడిగితే ఇవి అంతర్రాష్ట్ర సరిహద్దులు కాబట్టి మీకు ఉచితం లేదని ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు తెలియచేశారు. దయచేసి దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి దీనిపై వివరణ ఇవ్వాలని నాలుగు మండలాల మహిళలు కోరుకుంటున్నారు.

## స్పిల్ వే నుండి విడుదలవుతున్న వరద జలాలు



**పోలవరం, ఆగస్టు 16(తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం నుండి 4,03,425 క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. భద్రాచలం వద్ద 29.40 అడుగులకు చేరుకున్న నీటిమట్టం అల్పపీడన ప్రభావంతో రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం అనూహ్యంగా పెరుగుతూ వస్తుంది. శనివారం నాటికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 29.40 అడుగులకు చేరుకుంది. వర్షాల ప్రభావంతో గోదావరి ఉపనదులు కడెం, మంజీర, హరిద్ర, ఇంద్రావతి, మానేరు, ప్రాణహిత, కిన్నెరసాని, శబరి, సీలేరు నదుల నుండి, మార్గమధ్యంలో కొండవాగుల నుండి గోదావరిలోకి వస్తున్న జలాలతో గోదావరి నీటిమట్టం గత రెండు రోజులుగా క్రమక్రమంగా పెరుగుతుంది. పోలవరం ప్రాజెక్టులోకి వస్తున్న 4,03,425 క్యూసెక్కుల వరద జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 29.500మీటర్లు దిగువన 20.120 మీటర్లు నమోదయినట్లు ఇఇ శ్రీనివాసరావు తెలిపారు. ధవళేశ్వరం వద్ద 13.99 మీటర్లు నీటిమట్టం నమోదయినట్లు ఇఇ వై. కాశీ విశ్వేశ్వరరావు తెలిపారు.

## తులసి మాలల అలంకరణలో పట్టిసీమ వెంకటేశ్వర స్వామి



**పోలవరం, ఆగస్టు 16 (తెలుగు రాష్ట్రం విలేకరి):** కృష్ణాష్టమి సందర్భంగా పట్టిసీమ శ్రీ సుదర్శన కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తులసి మాలలతో విష్ణు సహస్రనామార్చన కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల గ్రామాల నుండి కాలినడకన మహిళా భక్తులు వచ్చి దర్శనాలు చేసుకుని తొమ్మిది శనివారాల మొక్కులు తీర్చుకున్నారు. పట్టిసీమ గ్రామానికి చెందిన కెల్లి సత్యకుమార్, సత్యశ్రావణి, కెల్లి జ్ఞానేశ్వర్, శ్యామ్ శ్రీ దంపతులు, బండి రామకృష్ణ, శ్రీదేవి దంపతులు భారీ అన్నదానం నిర్వహించారు. సుమారు ఐదువేల మంది భక్తులు ఆలయ దర్శనానికి వచ్చినట్లు ఆలయ అర్చకులు శంకరమంచి వెంకట్రామశర్మ తెలిపారు.

## జయంతిపురంలో పర్యటించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం విలేకరి):** జయంతిపురం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వరదనీరు ఇళ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వెంటనే గ్రామానికి వెళ్లి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో వరద నీరు ప్రవాహం ఎలా వస్తోందో పరిశీలించిన ఎమ్మెల్యే, తూములు పెద్దవి చేసి, పూడిక తీసే పనులు చేపట్టి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత ఆర్.అండ్.బి. మరియు రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే రైతుల సమస్యలను పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**జీలుగుమిల్లి, ఆగస్టు 16(తెలుగురాష్ట్రం విలేఖరి):** రాచన్న గూడెం గ్రామంలో శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. చిన్నికృష్ణులు గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు. గ్రామంలో ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత సెక్రటరీ పేరుబోయిన దాము, యాదవ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం నిర్వాసిత గిరిజనేతర భూములను ఆక్రమించడం సిపిఎం ఆపాలి: అఖిలపక్షం



**కూనవరం, ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం విలేకరి):** పూర్తి ప్యాకేజీ రాని గిరిజనేతర పోలవరం నిర్వాసిత రైతులను భూస్వాములుగా చిత్రకరించి వారి భూములను సిపిఎం గిరిజన సంఘం జెండాలు పాతటం ఆపాలని బిజెపి ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష వైసిపి టిడిపి, కాంగ్రెస్, ఏవిఎస్ పి అన్ని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బిజెపి నాయకులు పాయం వెంకయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో అఖిలపక్ష నాయకులు ప్రసంగిస్తూ సిపిఎం ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన పోలవరం నిర్వాసిత పాదయాత్రలో బ్యాక్ వాటర్ వచ్చేవరకు గిరిజన గిరిజనేతరులకు రక్షణగా అండగా సిపిఎం ఉంటుందని ఇచ్చిన హామీ మర్చిపోయారా? అని ప్రశ్నించారు గతంలో పూర్తి న్యాయం జరగాలంటే సిపిఎం గెలిపించమని కోరి, గెలిపించాక న్యాయం చేయలేదు ఎందుకు 30ఏళ్ళు న్యాయం చేయలేదని ప్రశ్నించారు. మీది ద్రోహం కాదా? సిపిఎం రోజుకో మాట రోజుకో నినాదం ఇస్తూ గందరగోళంలో ఉందని సిపిఎం రెచ్చగొట్టే చర్యలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కూటమి తరపున ప్రతిపక్షం తరపున బ్యాక్ వాటర్ వచ్చేవరకు అండగా ఉంటామని పాతిన జెండాలు సిపిఎం తీయకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాబోయే కాలంలో ఇళ్ల నష్టపరిహారం ఇచ్చిన ఇల్లు కూడా గిరిజనులకు పంచమని అడుగుతారా? అని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. పార్టీ ఉనికిని కాపాడుకోవటానికి ఇంత దిగజారే ప్రవర్తించడం బాధాకరం అన్నారు. గిరిజన సంఘం సిపిఎం వేరువేరు అనే ప్రజలను నమ్మిస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ సదస్సులో బీజేపీ జిల్లా కార్యదర్శులు మోదుగు పెరమయ్య, కామేశ్వరి, టిడిపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి ఎడవల్లి భాస్కర్, గాడేసుల ప్రేమ్ చంద్, వైసీపీ జిల్లా బీసీ సంఘం కార్యదర్శి ఆవుల మరియదాసు, విఆర్ పురం వైసిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగులు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, జిల్లా ఆర్టిఐ నాయకులు బొడ్డు సత్యనారాయణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పొడియం గోపాల్, మండల నాయకులు కాపురపు ఉమా, మండల యూత్ లీడర్ మోడెం నరేష్, మండల ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, వాగ్దానపు చిన్న రాజారావు, మండల నాయకులు పిట్ట రాజు, జె ఎస్సీ రాష్ట్ర కార్యదర్శి కుంజ అనిల్, ఏ వి ఎస్ పి జిల్లా అధ్యక్షులు సోడే ముత్తయ్య, దళిత నాయకులు మోతుకూరి వెంకన్న, చింతూరు బిజెపి మండల మాజీ అధ్యక్షులు డి వి ఎస్ రమణారెడ్డి, కిసాన్ మోర్చా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లా ప్రసాద్, కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్, వి ఆర్ పురం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, అసెంబ్లీ కో కన్వీనర్ కారం ధారయ, గిరిజన మోర్చా డివిజన్ నాయకులు సోది నాగేశ్వరావు, మండల సెక్రెటరీ ఉయిక రత్తయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నోముల సత్యనారాయణ, కడుపు వెంకటరమణ, గూటల రాంబాబు, కుంజ చంద్రయ్య, తుర్లపాటి కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

## ఆప్కాబ్ చైర్మన్ ని కలిసిన పిఎసిఎస్ చైర్మన్లు



**లింగపాలెం, ఆగస్టు 16 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులను మండలంలోని ఐదుగురు పిఎసిఎస్ అధ్యక్షులు శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మఠంగూడెం పిఎసిఎస్ చైర్మన్ గరిమళ్ల చలపతిరావు, లింగపాలెం పిఎసిఎస్ చైర్మన్ మోరంపూడి మల్లిఖార్జునరావు, ధర్మాజీగూడెం పిఎసిఎస్ చైర్మన్ నిమ్మగడ్డ సుధాకర్, కే.గోకవరం పిఎసిఎస్ చైర్మన్ మందలపు లక్ష్మణ్ ప్రతాప్, రంగాపురం పిఎసిఎస్ చైర్మన్ ఇనుగంటి దినేష్ ఉన్నారు.

## తెలుగుభాషా సేవా పురస్కారానికి ఎంపికైన మన్యం కవి నూనె




**వి ఆర్ పురం, ఆగస్టు 16(తెలుగురాష్ట్రం విలేఖరి):** శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ సాంస్కృతిక వ్రతువులో భాగంగా తెలుగు భాషా తెలుగు సాహిత్యం తెలుగు కళలు తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది సాహితీ కార్యక్రమాలు చేస్తున్నారు . ఈ నేపధ్యంలో శ్రీశ్రీ కళావేదిక ఆగస్టు 31-2025 ఆదివారం కొత్త రఘురామయ్య కాలేజీ ఆడిటోరియం నందు నరసరావుపేట పల్నాడు జిల్లా లో తెలుగు భాషా దినోత్సవ సంబరాలకు మన్యం కవి నూనే రమేష్ కు ఆహ్వానం అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు సాహిత్య సేవలను గుర్తించి తెలుగు భాషా పరిరక్షణలోచేస్తున్న కృషికి గుర్తింపుగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే తెలుగుభాషా దినోత్సవ సంబరాలలో తెలుగు తేజం తెలుగు భాషా సేవా పురస్కారానికి ఎంపిక చేశారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు ఆహ్వానం అందటం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు భాషా దినోత్సవ సంబరాలు విజయవంతం కావాలని అభిలషించారు. ఈ కార్యక్రమం లో పాల్గొనే అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళావేదిక చెర్మెన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, మహిళా అధ్యక్షురాలు జి. ఈశ్వరిభూషణంకు ఆయన ధన్యవాదములు తెలియజేసారు.

## వైసిపి పాలనలో సొసైటీలు అస్తవ్యస్తం -ఆప్కాబ్ చైర్మన్ గన్ని



**చింతలపూడి, ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** వైసిపి పాలనలో రాష్ట్రంలోని సొసైటీలను అస్తవ్యస్తం చేశారని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. శనివారం కామవరపుకోట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కామవరపుకోట పీఏసీఎస్ త్రీ మ్యాన్ కమిటీ ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో 13 డిసిసిబి బ్రాంచ్ లు ఉంటే వాటిలో తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలు నష్టాల బాటలో ఉన్నాయన్నారు. తూర్పుగోదావరి రు.150 కోట్ల నష్టంతో ఉంటే పశ్చిమగోదావరి రూ 100 కోట్ల నష్టాల్లో ఉందని ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో సొసైటీలకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కామవరపు కోట పిఎసిఎస్ నాలుగు కోట్ల నష్టాలతో ఉందని, దీనిని లాభాల బాటలోకి తీసుకువచ్చేందుకు నూతన కమిటీ కృషి చేయాలి అన్నారు. పామాయిల్ రైతుల ఖాతాలను ప్రైవేటు బ్యాంకుల నుండి సొసైటీలకు మళ్లే విధంగా నూతన కార్య వర్గం చర్యలు తీసుకోవాలన్నారు. నూతన సొసైటీ భవనానికి ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తానని అదేవిధంగా రైతులకు లోన్లు నిమిత్తం రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కమిటీలు రైతులకు ఉపయోగకరంగా ఉండేలా సొసైటీల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు ఏలూరి హరిబాబు, మాజీ ఏఎంసి చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ ఎంపీపీ మద్ది పోటి నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి ఘంటా సుధీర్ బాబు, నెక్కలపు సూర్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు బాలవర్ధిని రాజు, జనసేన మండల అధ్యక్షులు షేక్ వల్లి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ భేష్ -టీడీపీ నేతలు



**కూనవరం, ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం విలేకరి):** కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు కూటురు గ్రామ పంచాయతీ ముల్లూరు గ్రామంలో టీడీపీ నాయకులు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముల్లూరు గ్రామంలో పైదా శృతి అనే ఆమె ఇంటికి వెళ్ళగా నాకు నలుగురు పిల్లగాళ్లు ఉన్నారు వాళ్ళందరికీ తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి 13 వేల రూపాయలుచొప్పున నలుగురికి 52 వేల రూపాయలు పడ్డాయి తెలిపింది. సీఎం చంద్రబాబు నాయుడు అన్న మాట నిలబెట్టుకున్నారని ఆయన కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ బీసీ సెల్ అధ్యక్షులు మండల కోఆర్డినేటర్ సోమక సత్యనారాయణ, సీనియర్ నాయకులు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు తుంగల కన్నారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు సోడా నాగేశ్వరరావు, తుంగల శ్రీనివాసరావు, సిందిరాల పెద్ద సత్యనారాయణ, తాలూరి సత్యనారాయణ, శీలం బ్రహ్మయ్య, సారలంక విజయ్ కుమార్, సేలం కన్నయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**అయినవిల్లి, ఆగస్టు16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** నేదునూరు గ్రామంలో నల్ల చెరువు ఇస్కాన్ మందిరం వద్ద వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు దైవ దర్శనం చేసుకున్నారు. నేదునూరు గ్రామంలో జమ్మచెట్టు దుర్గమ్మ గుడి వద్ద శ్రీ గోపాల కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ అన్న సమారాధన నిర్వహించి ఉట్టు కొట్టి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయం చిక్కాల వారి వీధి కాపుల రామాలయం వీధి వీరభద్ర స్వామి గుడి వద్ద,రాజుల రామాలయం వద్ద బొక్కా వారి వీధి రామాలయం వద్ద ఉట్టి కొట్టి ఉత్సాహంగా భక్తులు కృష్ణాష్టమి వేడుకలో పాల్గొన్నారు.

## పల్లెలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**వి. ఆర్. పురం, ఆగస్టు 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మండలంలోని పలు గ్రామాలు రాజుపేట కాలనీ, వడ్డిగూడెం, విఆర్ పురం, రేఖపల్లి, సీతంపేట, శ్రీరామగిరి గ్రామాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజుపేట కాలనీ లో శ్రీకృష్ణుని వేషధారణలో పిల్లలు ప్రజలను భక్తులను ఆకర్షనీతులను చేశారు. పందిరికి ఉట్టి కట్టి కొట్టి గ్రామస్తులందరూ కృష్ణాష్టమిని కన్నుల పండుగ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కృష్ణుని గురించి శ్రీ కృష్ణాష్టమి ప్రాముఖ్యతను ప్రజలందరికీ అర్థమయ్యేలా, హిందూ మతంలో శ్రీ కృష్ణుడి పుట్టినరోజుగా జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగనీ,ఇది భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచే పవిత్ర వేడుకగా వర్ణించారు. ఈ రోజున, ప్రజలు ఉపవాసం ఉంటారనీ, ప్రత్యేక పూజలు చేస్తారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పాండ్యా ఈగో కారణంగానే క్రికెట్‌కు స్టార్ ప్లేయర్ దూరం

## అనవసరంగా కోహ్లీ, రోహిత్‌లను ఆడిపోసుకున్నారు

**టీమ్ ఇండియా మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్.. ఐపీఎల్ 2025లో కామెంటరీ ప్యానెల్ నుంచి ఉన్నట్టుండి తప్పుకోవడం ఇటీవల క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం వెనుక రోహిత్ శర్మ లేదా విరాట్ కోహ్లీల హస్తం ఉండవచ్చని చాలా కాలంగా ఊహాగానాలు వినిపించాయి.**



టీమ్ ఇండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్, ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సంచలన విషయాలు వెల్లడించారు. ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుంచి తనను తొలగించడం వెనుక ఉన్న అసలు కారణం రోహిత్ శర్మ లేదా విరాట్ కోహ్లీ కాదని ఆయన స్పష్టం చేశారు. ఒక ఆటగాడిని నిర్మొహమాటంగా విమర్శించినందుకే తాను ప్యానెల్ నుంచి తొలగించబడ్డానని ఇర్ఫాన్ పఠాన్ తెలిపారు. ఆ ఆటగాడు మరెవరో కాదు, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అని ఇర్ఫాన్ వెల్లడించారు.

ది లల్లన్‌టాప్ అనే వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ పఠాన్ ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుంచి తనను తీసివేయడం వెనుక హార్దిక్ పాండ్యా హస్తం ఉండవచ్చని సూచించారు. ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా మొదటి సీజన్‌లోనే అతని ప్రదర్శనపై ఇర్ఫాన్ పఠాన్ విమర్శలు చేశారు. ఇవే హార్దిక్ అహంకారాన్ని దెబ్బతీసి ఉండవచ్చని ఇర్ఫాన్ అభిప్రాయపడ్డారు. ఒక కామెంటేటర్‌గా, ఆటగాళ్ల ఆటను నిష్పక్షపాతంగా విశ్లేషించడం తన బాధ్యత అని ఇర్ఫాన్ స్పష్టం చేశారు. "నేను 14 మ్యాచ్‌లలో 7 మ్యాచ్‌లలో విమర్శిస్తున్నానంటే, నేను చాలా మర్యాదగా ఉన్నట్లే. ఇదే మా పని" అని ఆయన అన్నారు. క్రికెట్‌లో విమర్శలు సహజం అని కూడా చెప్పారు. ఇర్ఫాన్ పఠాన్, హార్దిక్ పాండ్యాల మధ్య వ్యక్తిగతంగా ఎలాంటి వైరం లేదని ఇర్ఫాన్ పఠాన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. "నా తర్వాత బరోడా నుంచి వచ్చిన ఆటగాళ్లు %-% దీపక్ హుడా, కృనాల్ పాండ్యా లేదా హార్దిక్ పాండ్యా.. వీరిలో ఎవరూ ఇర్ఫాన్-యూసుఫ్ తమకు సహాయం చేయలేదని చెప్పలేరు," అని ఇర్ఫాన్ వివరించారు. గతంలో హార్దిక్‌కు సపోర్టుగా నిలిచిన సందర్భాలను కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. ముంబై ఇండియన్స్ కెప్టెన్సీని కోల్పోయిన తర్వాత రోహిత్ శర్మ అభిమానులు హార్దిక్‌పై విమర్శలు చేసినప్పుడు, ఇర్ఫాన్ పఠాన్ అతనికి మద్దతుగా మాట్లాడారు. "ఒక ఆటగాడిని విమర్శించడంలో తప్పు లేదు. మీరు ఆడితే, ఇవన్నీ భరించాల్సి ఉంటుంది. ఇది సునీల్ గవాస్కర్, దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు కూడా జరిగింది. కానీ వారు ఎప్పుడూ తమను ఆట కంటే గొప్పగా భావించుకోలేదు" అని ఇర్ఫాన్ అన్నారు. " అయితే, హార్దిక్‌పై ఉపయోగించిన అసభ్య పదజాలానికి నేను వ్యతిరేకం" అని ఆయన అన్నారు. ఇర్ఫాన్ పఠాన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాలలో పెద్ద చర్చకు దారితీశాయి.

# రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ వెనుక ఇంత కుట్ర జరిగిందా.. బీసీసీఐపై మండిపాటు

**భారత క్రికెట్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇటీవల టెస్ట్ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంగ్లాండ్ పర్యటనకు సరిగ్గా ముందు, ఈ ఇద్దరు ఆటగాళ్లు సోషల్ మీడియా ద్వారా తమ టెస్ట్ కెరీర్‌కు వీడ్కోలు పలికారు. ఈ నిర్ణయం వెనుక చాలా ప్రశ్నలు తలెత్తాయి. అయితే, మాజీ భారత ఫాస్ట్ బౌలర్ కర్సన్ ఘావ్రీ ఈ విషయంపై ఒక సంచలన ఆరోపణ చేశారు. వారి రిటైర్‌మెంట్ స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయం కాదని, ఇది బీసీసీఐ,సెలెక్టర్ల అంతర్గత రాజకీయాల ఫలితమేనని ఆయన తెలిపారు.**



కర్సన్ ఘావ్రీ అభిప్రాయం ప్రకారం.. విరాట్ కోహ్లీ కనీసం మరో రెండు సంవత్సరాలు టెస్ట్ జట్టులో కొనసాగవచ్చు. కానీ, కోహ్లీ వంటి ఒక గొప్ప క్రికెటర్‌కు బీసీసీఐ వీడ్కోలు మ్యాచ్ కూడా ఇవ్వకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఓ షోలో కోహ్లీ అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించడం గురించి అడిగినప్పుడు.. ఘావ్రీ.. ఇది ఒక సీక్రెట్. కోహ్లీ తప్పకుండా మరికొన్నేళ్లు భారత్ తరపున ఆడాల్సి ఉండేది. కానీ ఏదో అతడిని రిటైర్మెంట్ తీసుకోవడానికి బలవంతం చేసిందని నేను భావిస్తున్నాను. అతను రిటైర్‌మెంట్ తీసుకున్నప్పుడు బీసీసీఐ అతనికి వీడ్కోలు కూడా ఇవ్వలేదు." అని అన్నారు.

కర్సన్ ఘావ్రీ ఈ సందర్భంగా రోహిత్, కోహ్లీ ఇద్దరూ భారత జట్టు మేనేజ్‌మెంట్‌లోని అంతర్గత రాజకీయాలకు బాధితులయ్యారని ఆరోపించారు. "ఇది బీసీసీఐ అంతర్గత రాజకీయాలు, వాటిని అర్థం చేసుకోవడం చాలా కష్టం. అందుకే వారు ముందుగానే రిటైర్‌మెంట్ తీసుకున్నారని నేను భావిస్తున్నాను. రోహిత్ శర్మ కూడా ముందుగానే రిటైర్‌మెంట్ తీసుకున్నాడు. వారిని బయటకు వెళ్లమని చెప్పబడింది. వారు వెళ్లాలని అనుకోలేదు. వారు కొనసాగాలని కోరుకున్నారు. కానీ సెలెక్టర్లు, బీసీసీఐ ఆలోచనలు వేరే విధంగా ఉన్నాయి. ఇది ఒక రకమైన రాజకీయ వ్యవహారం" అని ఘావ్రీ అన్నారు.

రోహిత్, విరాట్‌ల వంటి సీనియర్ ఆటగాళ్లను అకస్మాత్తుగా జట్టు నుంచి తొలగించాలనే నిర్ణయాలు, కొత్త తరం ఆటగాళ్లకు అవకాశం కల్పించడం వెనుక తీసుకున్నవని విశ్లేషకులు చెబుతుంటారు. కానీ, అది ఎంతవరకు నిజమనేది ఇప్పటికీ చర్చనీయాంశమే.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్‌మెంట్ తీసుకున్నారు. అదేవిధంగా, ఈ సంవత్సరం ప్రారంభంలో టెస్టులకు కూడా వీడ్కోలు పలికారు. ఇప్పుడు ఈ ఇద్దరు ఆటగాళ్లు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. ఈ ఏడాది అక్టోబర్‌లో టీమ్ ఇండియా ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్ ఆడనుంది. అయితే, కొన్ని నివేదికల ప్రకారం ఈ పర్యటన రోహిత్, కోహ్లీకి చివరి పర్యటన కావచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ విషయంపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

# 10 ఫోర్లు, 4 సిక్సర్లతో బౌలర్ల భరతం..



కరేబియన్ గడ్డపై పాకిస్తాన్ బౌలర్లను ఉతికి ఆరేశాడు ఓ ఆస్ట్రేలియా వికెట్ కీపర్, బ్యాటర్. అదిరిపోయే హాఫ్ సెంచరీ చేయడమే కాదు.. తన జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ ఆటగాడు వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పడమే కాదు.. ఇంకా 16 బంతులు మిగిలి ఉండగానే టోర్నమెంట్‌లో తన జట్టుకు తొలి విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సీపీఎల్ 2025లో రెండో మ్యాచ్‌ను కేవలం 59 బంతుల్లో 114 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. ఈ సమయంలో ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బెన్ మెక్‌డెర్మాట్ 10 ఫోర్లు, 4 సిక్సర్లతో అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించాడు. వెస్టిండీస్ కెప్టెన్ కూడా అజేయంగా అర్ధ సెంచరీ సాధించడం విశేషం.

CPL 2025లో రెండవ మ్యాచ్ సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్, గయానా అమెజాన్ వారియర్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఆండ్రీ ఫ్లెచర్ జట్టు తరపున అద్భుతంగా బ్యాటింగ్ చేసి 41 బంతుల్లో 60 పరుగులు చేశాడు. ఫ్లెచర్ తన ఇన్నింగ్స్‌లో ఒక ఫోర్, ఐదు సిక్సర్లు బాదాడు. అతడితో పాటు యువ ఆటగాడు జైద్ గల్లీ 24 పరుగులు సాధించాడు. అమెజాన్ వారియర్స్ తరపున ఆల్ రౌండర్ డ్వేన్ ప్రిటోరియస్ నాలుగు ఓవర్లలో 43 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టగా.. ఇమ్రాన్ తాహిర్ రెండు వికెట్లు తీశాడు. బెన్ మెక్‌డెర్మాట్ ఈ 153 పరుగుల లక్ష్యాన్ని అత్యంత ఈజీగా కానిచ్చేశాడు. ఐదు వికెట్ల తేడాతో తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు.

లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అమెజాన్ వారియర్స్ తొలి వికెట్‌ను ముందుగానే కోల్పోయింది. కానీ ఆ తర్వాత బెన్ మెక్‌డెర్మాట్, షాయ్ హోప్‌తో కలిసి రెండో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ భాగస్వామ్యంలో మెక్‌డెర్మాట్ 39 బంతుల్లో 75 పరుగులు చేసి భీకర ఇన్నింగ్స్ ఆడాడు. తన ఇన్నింగ్స్‌లో అమెజాన్ వారియర్స్ బౌలర్లలో ఎవరినీ వదిలిపెట్టలేదు. అలాగే ఈ ఇన్నింగ్స్‌లో డాషింగ్ బ్యాట్స్‌మెన్.. పాకిస్తాన్‌కు చెందిన అబ్బాస్ అఫ్రిది వేసిన ఒకే ఓవర్‌లో 21 పరుగులు చేశాడు. దీనితో పాటు అతడు నసీమ్ షాను బౌండరీలతో వెల్‌కమ్ చెప్పాడు.

బెన్ మెక్‌డెర్మాట్ మాత్రమే కాదు.. షాయ్ హోప్ 56 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. అతడు తన ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. మెక్‌డెర్మాట్ వికెట్ పడిన తర్వాత కూడా.. ఓ ఎండ్‌లో హోప్ వేగంగా పరుగులు రాబట్టాడు. తన జట్టును 16 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించాడు. ఆపై ఆల్ రౌండర్ మొయిన్ అలీ 19 పరుగులు చేసి అవుటయ్యాడు. సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఆ జట్టు తరపున అబ్బాస్ అఫ్రిది రెండు ఓవర్లలో 24 పరుగులకు రెండు వికెట్లు పడగొట్టగా.. నసీమ్ షా, ఫజల్హాక్ ఫరూఖీ, వకార్ సలాంఖేల్ చెరో వికెట్ తీశారు. ప్రారంభ ఓవర్లలో సెయింట్ కిట్స్ బౌలర్ నసీమ్ షా వేసిన ఓవర్‌లో బెన్ మెక్‌డెర్మాట్ క్యాచ్‌ను వదిలేశారు. ఆ సమయంలో అతడు 32 పరుగులు చేశాడు. ఆపై ఎవ్వరికీ ఛాన్స్ ఇవ్వకుండా బౌండరీల వర్షం కురిపించాడు.

# బుమ్రా తన ఫిట్‌నెస్ కోసం మరింత శ్రమించాలి: సంజయ్ మంజ్రేకర్

**భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తన ఫిట్‌నెస్ కోసం మరింత శ్రమించాలని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ సూచిస్తున్నాడు. తాజాగా అతడు ఇంగ్లాండ్ టూర్‌లో అయిదు టెస్టులకు గాను, కేవలం మూడింట్లోనే ఆడిన విషయాన్ని మంజ్రేకర్ ప్రస్తావించాడు. ప్రస్తుతం బుమ్రా.. వరుసగా రెండు టెస్ట్‌మ్యాచ్‌లు ఆడలేని నేపథ్యంలో, సెలెక్టర్లు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని అతడు విశ్లేషించాడు. వర్క్‌లోడ్ నేపథ్యంలో బుమ్రా ఆడని మ్యాచుల్లోనే టీమ్‌ఇండియా విజయం సాధించిన విషయాన్నీ అతడు గుర్తు చేశాడు.**

'మనం కొన్ని విషయాలను ఎంత దాచాలని ప్రయత్నించినా.. దాగవు. వాస్తవాలు వేరుగా ఉంటాయి. నిజానికి ఇంగ్లాండ్ టూర్‌లో బుమ్రా ఆడని రెండు మ్యాచుల్లోనే టీమ్‌ఇండియా విజయం సాధించింది. సెలెక్టర్లు ఇకనైనా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ సిరీస్ వారికి గొప్ప పాఠంలాంటింది. టీమ్‌ఇండియా గెలిచిన రెండు టెస్ట్ మ్యాచుల్లో విరాట్ కోహ్లీ, ఛతేశ్వర్ పుజారా, రోహిత్ శర్మ, మహమ్మద్ షమీ, బుమ్రా కూడా లేరు' అని సంజయ్ మంజ్రేకర్.. కుండబద్దలు కొట్టాడు.

అలాగే అతడు సెలెక్టర్లకు పలు సూచనలూ చేశాడు. 'బుమ్రా వరుసగా రెండు టెస్ట్‌మ్యాచ్‌లు ఆడలేనప్పుడు, అతణ్ని సెలెక్టర్లు ఎంపిక చేయకూడదు. కులదీప్ యాదవ్ విషయంలో వారు కఠినంగా ఉన్నట్లే ఇతర పెద్ద ఆటగాళ్ల ఎంపికపైనా అలాగే వ్యవహరించాలి' అని మంజ్రేకర్ సూచించాడు. బుమ్రాకు కూడా అతడు ఓ సలహా ఇచ్చాడు. 'జస్‌ప్రీత్ బుమ్రాను నేను అభిమానిస్తా. అయితే పూర్తి ఫిట్‌గా లేనప్పుడు ఆడటం సవాళ్లతో కూడుకున్నదే. అందుకే, బుమ్రా తన ఫిట్‌నెస్ మీద మరింత దృష్టి పెట్టాలి' అని సంజయ్ మంజ్రేకర్ వివరించాడు. తెందుల్కర్- అండర్సన్ ట్రోఫీలో మూడు మ్యాచ్‌లు ఆడిన జస్‌ప్రీత్ బుమ్రా 26.00 యావరేజ్‌తో 14 వికెట్లు తీసుకున్నాడు. రెండు సార్లు అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. మొత్తంగా 119.4 ఓవర్లపాటు బౌలింగ్ వేశాడు.

# 60 సెంచరీలు, 100 హాఫ్ సెంచరీలు కన్నుమూసిన క్రికెట్ దిగ్గజం

**ఆస్ట్రేలియా క్రికెట్ ప్రపంచంలో విషాదం నెలకొంది. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్, దిగ్గజ క్రికెటర్ బాబ్ సింప్సన్ శనివారం కన్నుమూశారు. ఆయన వయసు 89 సంవత్సరాలు. ఈరోజు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న మూడో, చివరి టీ20 మ్యాచ్‌లో ఈ దిగ్గజానికి నివాళులు అర్పించనున్నారు.**

క్రికెట్ ప్రపంచంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం ఆ దేశ మాజీ కెప్టెన్ బాబ్ సింప్సన్ కన్నుమూశారు. 89 సంవత్సరాల వయస్సులో ఆయన సిడ్నీలో తుదిశ్వాస విడిచారు. ఈ లెజెండరీ ఆటగాడి మరణంతో ఆస్ట్రేలియా క్రికెట్‌తో పాటు ప్రపంచ క్రికెట్ సమాజంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈరోజు ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య జరిగే మూడవ టీ20 మ్యాచ్‌లో ఆసీస్ ఆటగాళ్లు తమ చేతికి నల్లటి బ్యాండ్ కట్టుకుని ఈ దిగ్గజానికి నివాళులు అర్పించనున్నారు.





బాబ్ సింప్సన్ తన సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన రికార్డులు నెలకొల్పారు. 1957 నుంచి 1978 మధ్య ఆస్ట్రేలియా తరపున 62 టెస్టులు, 2 వన్డేలు ఆడారు. టెస్టుల్లో 10 సెంచరీలు, 27 అర్ధసెంచరీలు సహా 4,869 పరుగులు చేశారు. అంతేకాకుండా, ఆయన ఒకే ఇన్నింగ్స్‌లో 311 పరుగుల ట్రిపుల్ సెంచరీ సాధించడం ఒక అరుదైన ఘనత. టెస్టుల్లో బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో కూడా సత్తా చాటి 71 వికెట్లు పడగొట్టారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఆయన రికార్డులు ఇంకా అసాధారణం. 257 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 60 సెంచరీలు, 100 హాఫ్ సెంచరీలు సాధించి 21,029 పరుగులు చేశారు. బౌలింగ్‌లో 349 వికెట్లు పడగొట్టి ఆల్‌రౌండర్‌గా తన సత్తా ఏంటో నిరూపించుకున్నారు.

ఒక ఆటగాడిగానే కాకుండా, కెప్టెన్, కోచ్‌గా కూడా బాబ్ సింప్సన్ ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఎనలేని సేవలు అందించారు. ఆయన 39 టెస్టులకు ఆస్ట్రేలియా కెప్టెన్‌గా వ్యవహరించారు. 1986 నుంచి 1996 వరకు పదేళ్ల పాటు ఆస్ట్రేలియా హెడ్ కోచ్‌గా జట్టును విజయపథంలో నడిపించారు. ఆయన కోచింగ్ హయాంలోనే ఆస్ట్రేలియా 1987లో వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. అలాగే, 1989లో ఇంగ్లాండ్‌లో జరిగిన ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌ను, 1995లో వెస్టిండీస్‌లో వారిపై సిరీస్‌ను గెలిచి ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యం చాటింది.

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ వా, బాబ్ సింప్సన్ మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "బాబ్ సింప్సన్ ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఆయన కంటే ఎక్కువగా ఎవరూ సేవ చేయలేదు. ఒక కోచ్, ఆటగాడు, కామెంటేటర్, రచయిత, సెలెక్టర్, మెంటార్, జర్నలిస్టుగా ఆయన ఆస్ట్రేలియా క్రికెట్‌ను ఉన్నత స్థాయికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు" అని స్టీవ్ వా తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, క్రికెట్ ఆస్ట్రేలియా ఆయన పేరుతో బాబ్ సింప్సన్ అవార్డును కూడా ఏర్పాటు చేసింది.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఫొటో క్లిక్

### అందంతో మైమరిపిస్తున్న ప్యారీ వర్షా



# కూలీ దిమ్మతిరిగే కలెక్షన్స్



సూపర్‌స్టార్ రజనీకాంత్ మళ్లీ తన సత్తా చాటారు. యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన "కూలీ" సినిమా బాక్సాఫీస్‌ను కుదిపేస్తోంది.విడుదలైన తొలి రోజే "కూలీ" ప్రపంచవ్యాప్తంగా రూ.151 కోట్లు వసూలు చేసింది. తమిళ సినిమాల చరిత్రలో ఇదే సర్వోత్తమ ఓపెనింగ్గా నిలిచింది. ఈ ఘనత ఇప్పటివరకు ఎవరికీ రాలేదు.రెండో రోజు కూడా అదే జోరుతో సాగిన కూలీ, రూ.200 కోట్లు దాటింది. ఇండియన్ సినిమా ఓపెనింగ్స్‌లో టాప్ టెన్‌లో చోటు దక్కింది.భారత మార్కెట్లో "కూలీ" తొలి రోజే రూ.65 కోట్ల నికర వసూళ్లు సాధించింది. విజయ్ నటించిన "లియో" తర్వాత ఇది రెండో అతిపెద్ద ఓపెనర్.ఇండియాలో మొత్తం గ్రాస్ వసూళ్లు రూ.80 కోట్లకు చేరాయి. ఇది రజనీకాంత్ కెరీర్‌లో ఓ రికార్డ్.

**విదేశాల్లోనూ కూలీ హవా**

ఉత్తర అమెరికాలో "కూలీ" 3.04 మిలియన్ డాలర్లు రాబట్టింది. యూకేలో 124 వేల పౌండ్లు, ఆస్ట్రేలియాలో 5.35 లక్షల ఆస్ట్రేలియన్ డాలర్లు వసూలయ్యాయి.

ఈ వసూళ్లతో "కూలీ" ఓవర్సీస్ మార్కెట్లో అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రంగా నిలిచింది."జవాన్", "యానిమల్", "పఠాన్" వంటి బాలీవుడ్ బ్లాక్‌బస్టర్లను "కూలీ" ఓపెనింగ్ వసూళ్లలో మించి పోయింది. ఇది నిజంగా ఆశ్చర్యంగా ఉంది.ఈ సినిమాలో రజనీకాంత్‌తో పాటు నాగార్జున, శ్రుతి హాసన్, ఉపేంద్ర, అమీర్ ఖాన్ నటించారు. ఈ భారీ కాస్టింగ్ సినిమాకు బలమైన బజ్ తీసుకొచ్చింది.స్వాతంత్ర్య దినోత్సవం సెలవు కారణంగా మొదటి రోజు కలెక్షన్లు భారీగా పెరిగాయి. ఇది ఓ పెద్ద అడ్వాంటేజ్ అయింది.ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం, ఈ ఉత్సాహమే కొనసాగితే వారాంతంలో రూ.300 కోట్ల మార్క్ దాటవచ్చు.సూపర్‌స్టార్ రజనీకాంత్ ఇంకా కింగే అని మరోసారి ప్రూవ్ చేశారు. కూలీ విజయంతో ఆయన మళ్లీ ట్రెండ్ సెట్ చేశారు.

# కూలీ'కి తీసుకున్న రెమ్యూనరేషన్ ఎంత.. క్లారిటీ ఇచ్చిన అమీర్

రజనీకాంత్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం 'కూలీ'. గురువారం (ఆగస్టు 14)న విడుదలైన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర వంటి దిగ్గజ నటులు ప్రేక్షకులను అలరించారు. అయితే కూలీలో దాహా అనే అతిథి పాత్రలో నటించి అమీర్ ఖాన్ రెమ్యూనరేషన్ గురించి సోషల్‌మీడియాలో చర్చ జరుగుతోంది. అమీర్ ఏకంగా రూ.20 కోట్లు ఈ చిత్రంలో నటించేందుకు తీసుకున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలకు అమీర్ చెక్ పెట్టారు. తను ఈ సినిమా కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. "రజనీకాంత్‌పై నాకు ఉన్న ప్రేమ అభిమానానికి వెలకట్టలేరు. ఆయనతో కలిసి తెరపై కనిపించడమే పెద్ద రివార్డు. ఇందులో నేను అతిథి పాత్రలో మాత్రమే కనిపించాను. రజనీ, నాగార్జునలే అసలైన హీరోలు. 'కూలీ' చూసేందుకు ప్రేక్షకులు ఇంతలా ఆసక్తి చూపిస్తున్నారంటే అందుకు కారణం వాళ్లే. నా కోసం కాదు" అని అమీర్ తెలిపారు.



### ఇన్నాళ్లకు శుభవార్త చెప్పిన

# నితిన్.. ఫ్యాన్స్ ఖుషీ..



హీరో నితిన్ కృష్ణాష్టమి పర్వదినాన శుభవార్త చెప్పాడు. అయితే అది సినిమాల గురించి కాదు. తన వ్యక్తిగత జీవితం గురించి. గత ఏడాది సెప్టెంబర్‌లో నితిన్ తండ్రైన విషయం తెలిసిందే. అయితే కొడుకు గురించి మాత్రం ఫోటోలు, వీడియోలు బయటపెట్టలేదు. ఇప్పుడు కృష్ణాష్టమి రోజున తన కుమారుడి గురించి ఆ ఆసక్తికర విషయాన్ని అభిమానులతో పంచుకున్నాడు. తన కుమారుడి పేరును ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించాడు. 2020లో నితిన్ తను ప్రేమించిన షాలినీ అనే అమ్మాయిని పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నాడు. గత ఏడాది సెప్టెంబర్ 6వ తేదీన వీరిద్దరికి పండంటి మగ బిడ్డ జన్మించాడు. తాజాగా 11 నెలల తర్వాత తన కొడుకుకు ఏ పేరు పెట్టారో బయటపెట్టాడు నితిన్. కృష్ణాష్టమి సందర్భంగా ఓ ప్రత్యేక ఫోటోని పోస్ట్ చేస్తూ.. తన కొడుకుకు 'అవ్యుక్త్' అని నామకరణం చేసినట్లు తెలిపాడు. దీంతో నితిన్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం నితిన్ వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతున్నాడు. ఈ ఏడాది మార్చిలో భారీ అంచనాలతో 'రాబిన్‌హుడ్' అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. కానీ, ఆ సినిమా ఫ్లాప్ అయింది. గత నెలలో 'తమ్ముడు' అనే చిత్రం రిలీజ్ కాగా అది కూడా డిజాస్టర్‌గా నిలిచింది. నితిన్ త్వరలో 'బలగం' ఫేమ్ వేణుతో 'ఎల్లమ్మ' అనే సినిమా చేస్తాడని టాక్ వినిపిస్తోంది.

# ఓజీ'లో 'కన్మణి'గా ప్రియాంక అరుల్ మోహన్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గ్యాంగ్‌స్టర్ అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' సినిమా నుంచి ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె కన్మణి పాత్రలో అలరించనున్నారు.

'ఓజీ' రూపంలో ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని వెండితెరపై చూడబోతున్నామనే హామీని ఇప్పటిదాకా విడుదలైన ప్రచార చిత్రాలు ఇచ్చాయి. తాజాగా విడుదలైన ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్ మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఒక పోస్టర్ దయ, బలం, నిశ్శబ్దాన్ని ప్రదర్శిస్తోంది. మరో పోస్టర్ ప్రశాంతత, గృహ వాతావరణాన్ని సూచిస్తుంది. ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్ కట్టిపడేస్తోంది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మి, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఓజీ' చిత్రం సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

## 'ఫ్రెండ్లీ ఘోస్ట్' ఫస్ట్ లుక్ విడుదల

సుచిన్ సినిమాస్ లిమిటెడ్ బ్యానర్ పై మాస్టర్ జియాన్స్ సమర్పణలో సత్యం రాజేష్, రియా సచ్యదేవ్ ప్రధాన పాత్రలుగా తెరకెక్కుతున్న చిత్రం ఫ్రెండ్లీ ఘోస్ట్. సస్పెన్స్‌తో పాటు కామిడీకి పెద్ద పీట వేస్తూ దర్శకుడు జి.మధు సూధన్ రెడ్డి ఈ సినిమాను రూపొందించారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ ను హీరో మంచు మనోజ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ%ొ% "మంచి కాన్సెప్ట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించే విధంగా ఫ్రెండ్లి ఘోస్ట్ సినిమా త్వరలో థియేటర్స్ లో రాబోతోంది. ఈ సినిమా విజయం సాధించి హీరో రాజేష్, నిర్మాత విశ్వనాథ్, డైరెక్టర్ జి.మధు సూధన్ రెడ్డిలకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నా"అని అన్నారు. భీమ్స్ సంగీతం అందించిన ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, వెన్నెల కిషోర్, మధు నందన్, చమ్మక్ చంద్ర, 30 ఇయర్స్ పృథ్వి తదితరులు ముఖ్య పాత్రలో నటించారు. షుటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా నుండి సాంగ్స్, టీజర్, ట్రైలర్ త్వరలో రాబోతున్నాయి.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339